


# న్యూస్ తెలంగాణ


సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in    Follow us on:



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న " న్యూస్ తెలంగాణ " నందు పనిచేయుటకు జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత

ఆశక్తి కలవారు సంప్రదించగలరు
ఇంటర్వ్యూలు జరుగుచున్నవి

తెలంగాణ News TV న్యూస్ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013
: 9063286369,7993110686,



సంపుటి : 7    సంచిక :325    బుధవారం జూన్ -11- 2025    ఎడిటర్ : సాయి మనోహర్    పేజీలు : 10    వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.


## సుమోటోగా కేసు నమోదు

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు..
జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం
మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్
మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యూ చర్యలు


2లో

## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్


2లో

## పారిశ్రామిక ప్రగతికి టాస్క్‌ఫోర్స్..

### సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం



- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. మిగతా 2లో...

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, మిగతాది 2లో...

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల

మే 3 నుంచి 9 వరకు జరిగిన పరీక్షలు
నెల రోజుల్లోనే ఫలితాలను వెల్లడించిన ఏపీపీఎస్సీ
నాలుగు వేల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు ఎంపిక
జూన్ 23 నుంచి 30 వరకు ఇంటర్వ్యూలు

2లో

## హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే

రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం: జగన్
కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం
మహిళల గౌరవం పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ


2లో

## జగన్ ప్రభుత్వంలో సొంత చెల్లికే గౌరవంలేదు

'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్
అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
సజ్జల ఒక మూర్ఖుడు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ



వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు.
ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. మిగతాది 2లో...

## కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు


2లో

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ
ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు
మోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం.

# హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**హుజూర్ నగర్ నియోజకవర్గ న్యూస్ తెలంగాణ 11 జూన్** హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్నగర్ పద్మశాలి భవన్, మట్టపల్లి అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ కన్వీనర్ చిలువేరు అంజయ్య గార్ల ఆధ్వర్యంలో బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గారు మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి సంగం పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి కుటుంబాల్లో పేదవారిని గుర్తించి ప్రభుత్వ నుండి పూర్తి సహకారం అదేవిధంగా నూతన కమిటీ ద్వారా కృషి చేస్తామన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్. ఉపాధ్యక్షులుగా. దీకొండ వెంకటేశ్వర్లు. గుర్రం శ్రీనివాస్ .సంగిశెట్టి వెంకటేశ్వర్లు .కల్వకుంట్ల సైదులు. కొండ రాజేంద్రప్రసాద్. కార్యదర్శులుగా చిన్నం నవీన్. సంగు మల్లేష్ .ముషిని వెంకటేశ్వర్లు .పులిపాటి కిషోర్ గజవెల్లి వెంకటేశ్వర్లు .ముషం రవికుమార్. సహాయ కార్యదర్శులుగా ముశిని రామయ్య .కొండ హరీష్ అనబత్తుల కృష్ణమూర్తి .దుస్సా శ్రీనివాస్ గండూరి రాజు .గుండేటి వినయ్. గుగ్గిళ్ళ శ్రీనివాస్. ప్రచార కార్యదర్శిగా పిండిపోలు కోటేశ్వరరావు. గౌరవ అధ్యక్షులుగా దీకొండ లక్ష్మీనారాయణ. గౌరవ సలహాదారులుగా భవన నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# మంచుకొండ లో ఘనంగా ఏరువాక పౌర్ణమి సంబరాలు

**ఆదర్శ రైతు పీ. ఏ.సీ.ఎస్ చైర్మన్ మందడపు సుధాకర్ ఆధ్వర్యంలో ఏరువాక వేడుకలు**





**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్11** నాగలి ఎద్దులకు పసుపు కుంకుమ తో పూజలుమహిళలకు సారె పెట్టీ సాగుకు శ్రీకారం చుట్టిన మందడపు.ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఖమ్మం జిల్లా రఘు నాథపాలెం మండలం మంచుకొండ లో ఆదర్శ రైతు పీ ఏ సీ.ఎస్ చైర్మన్ మందడపు సుధాకర్ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .నాగలి కి అరక దున్నే ఎద్దులకు పసుపు కుంకుమ తో పూజలు చేసి,గ్రామ మహిళలకు సారె పెట్టీ సాగుకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మందడపు సుధాకర్ మాట్లాడుతూ నైరుతి రుతు పవనాలతో తొలకరి జల్లులు కురిసి నేలతల్లి సాగుకు సిద్ధంగా మారుతుంది.జేష్ఠ మాసం పౌర్ణమి నాడు ఏరువాక సాగాలని అనాదిగా పెద్దలు గ్రహాలు రుతు పవనాలు ఆధారంగా కాలచక్రం తో ముహూర్తం నిర్ణయించారుఏరువాక నాడు విత్తనాలు చల్లి సాగు మొదలు పెడితే మొక్కల్లో పర పరాగ సంపర్కం సకాలంలో జరిగి పూత కాత తో పంటలు పండి దిగుబడి మంచిగా వస్తుందని తెలిపారు.వేల సంవత్సరాలుగా ప్రకృతి తో అన్నదాత మమేక్యం అయ్యి రుతు పవనాలు ఆధారంగా పెద్దలు సాగుకు శ్రీకారం చుట్టడానికి జేష్ఠ మాసం పౌర్ణమి నాడు ఏరువాక మొదలు పెట్టాలని పెద్దలు అందించిన విజ్ఞానం ఈ తరానికి తెలిసేలా ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహించినట్లు ఆదర్శ రైతు మందడపు సుధాకర్ తెలిపారు

# శనివారం ఆదివారం యధావిధిగా కోదాడ సంత

- సంతలో రైతుల సౌకర్యాల కల్పనకు కృషి.
- చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.





**కోదాడ ప్రతినిధి, జూన్ 11(న్యూస్ తెలంగాణ):** కోదాడ వ్యవసాయ మార్కెట్ లో రైతులకు కావలసిన సౌకర్యాలకు కృషి చేస్తున్నట్లు కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు.బుధవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు వ్యాపారస్తులు,రైతులు శనివారం,ఆదివారాలలో పశువుల సంతలో జరిగే పశువుల క్రయవిక్రయాలు యధావిధిగా చేసుకోవచ్చన్నారు. బక్రీద్ పండగ ఉన్నందున డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ వారి ఉత్తర్వుల ప్రకారం బక్రీద్ పండుగ అయిపోయే వరకు 30 రోజులపాటు పశువుల సంత ను ఆపడం జరిగిందని బక్రీద్ పండుగ అయిపోయినందున మళ్లీ తిరిగి వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకోవాలన్నార ు.మార్కెట్ యార్డ్ లో తాగునీరు తోపాటు పశువులకు వ్యాపారస్తులకు రైతులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మార్కెట్లో ఉన్న సమస్యలను పాలకవర్గ సభ్యులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి దృష్టికి తీసుకువెళ్తామన్నారు.రైతులు వ్యాపారులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు వ్యాపారస్తులు రైతులు నేరుగా ప్రశాంతంగా సంతలో కొనుగోలు అమ్మకాలు వ్యాపారాలు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గంగిరెద్దు కుటుంబాలకు చెందిన బేరగాల్లు పొట్టకూటి కోసం లక్షల రూపాయలు పెట్టి ఇతర గ్రామాల నుండి ఆంధ్ర నుండి ఖమ్మం మిర్యాలగూడ సూర్యాపేట ఇతర సంతల నుండి పశువులను కొనుగోలు చేసి కోదాడ సంతకు తీసుకు వస్తున్న పశువులను కొనుగోలు రసీదులు ఉన్నప్పటికీ బజరంగ్దళ్ పేరుతో కళేబరాలకు తరలిస్తున్నరని కేసులు పెట్టించి గోశాలలకు తరలించి మాపొట్ట కొడుతున్నారని రైతులు చైర్ పర్సన్ వద్ద వాపోయారు.ఈ సమస్యలపై మంత్రి ఉత్తమ్ కూమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సెలక్షన్ సెక్రటరీ రాహుల్ సూపర్వైజర్ రంజిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులు ఇష్టారాజ్యంగా చేయడం సరికాదు

**హుజూర్ నగర్ నియోజకవర్గ న్యూస్ తెలంగాణ 11జూన్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందాపురంలో గల రెండు కోట్ల తో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కాంట్రాక్టర్ అధికారులు ఇష్టానుసారం గా చేస్తున్నారని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టముక్కల రాములు అన్నారు. బుధవారం హుజూర్నగర్ లోని గోవిందపురం బ్రిడ్జి వద్ద నిర్మాణ పనుల నిరసిస్తూ ఆందోళన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ పట్టణ ప్రజల కోసం రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తే బ్రిడ్జి పనులను డిజైన్ మార్చి పనులు చేస్తున్నార ని విమర్శించారు. సైడ్ వాల్స్ నిర్మాణమును గతంలో ఇచ్చిన నిబంధనల మేరకు కాకుండా మోడల్ మార్చాలని దానివల్ల భారీ వర్షల సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పట్టణంలోని గోవిందాపురంలో సుమారు మూడువేల మంది ప్రజలు ఉండగా వారి సౌకర్యార్థం మంత్రి ఉత్తం రెండు కోట్లు నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పబ్లిక్ హెల్త్ అధికారులు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ కలిసి బ్రిడ్జి వాల్స్ పనులను మార్చివేశారని విమర్శించారు. భారీ వరదల సమయంలో



నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సైడ్ వాల్స్ రోడ్డు పక్కన నుండి నిర్మించాలన్నారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉండేటి బాబు, బండి భాస్కర్, దాసరి శ్రీనివాస్ వీరస్వామి, చిట్టి మల్ల మట్టయ్య, భాస్కర్, చిలక బత్తిని అలివేలు, మంగమ్మ, మర్సకట్ల దాసు, గంపల కొండలు,గంపల కొండలు దాసరి వెంకట నర్సు పాప బత్తిని కృష్ణ, అన్నమ్మ పాల్గొన్నారు.

# వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెంట్ 3వ నూతన కేంద్ర నిర్మాణ పనులు ప్రారంభం



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 11** ఖమ్మం : గుట్టల బజార్ ప్రాంతంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం నందు వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ యొక్క నూతన కేంద్ర నిర్మాణ పనులు సంస్థ డైరెక్టర్ దేవకి వాసుదేవరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా పూజా నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు . గత 12 సంవత్సరాలుగా ఖమ్మంలో వేల మందికి శిక్షణ ఇచ్చినటువంటి వివేకానంద ఇన్స్టిట్యూట్ , మూడో పట్టణ ప్రాంతంలో కూడా యువత మరియు మహిళలకు ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు దేవకి వాసుదేవరావు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కేశవలాల్ పటేల్ , జయంతిలాల్ పటేల్ , చంద్రశేఖర్ , దేవకి రూపవతి , సంతోష , శ్రీనివాస్ చారి , రాముడు , బన్సీలాల్ , రాగిణి , కళ్యాణి మరియు రామకృష్ణ విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు .

# కాళేశ్వరంతో రైతుల కన్నీళ్ళు తుడిచిన కేసీఆర్ పై కుట్రల: చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి నియోజకవర్గం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (న్యూస్ తెలంగాణ) జూన్ 12**

కాళేశ్వరంతో రైతుల కన్నీళ్ళు తుడిచిన కేసీఆర్ పై కుట్రల అంటు సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు హాజరు సందర్భంగా హైదరాబాద్ భవన్ వద్ద కేసీఆర్ గారికి మద్దతుగా పాల్గొన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన ప్రజా కోర్టులో శిక్ష తప్పదు... కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర ప్రయత్నాలు మానుకొని పాలన పై దృష్టి పెట్టాలని చురకలు అంటించారు ...కాలేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములకు జీవం పోసిన కేసిఆర్ గారిని అన్నారు... ఎమ్మెల్యే గారి వెంట పెద్ద ఎత్తున సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నేతలు ఉన్నారు ....



# స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తా

## - సామాజిక కార్యకర్త కొల్లు సుబ్బారావు.



**కోదాడ ప్రతినిధి, జూన్ 11 (న్యూస్ తెలంగాణ):** వచ్చే జూలై నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేస్తానని అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామానికి చెందిన సామాజిక కార్తకర్త కొల్లు సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారుమండల కేంద్రం అనంతగిరిలో మాట్లాడుతూ గతంలో వార్డు సభ్యులుగా పనిచేశామని అందరికి అందుబాటులో ఉంటూ వార్డు ప్రజలకు వితంతు వృద్ధాప్య వికలాంగల పెన్షన్లు ఇప్పించామని వీధిలైట్లు డ్రైనేజీసీసీరోడ్లు నిర్మాణం కొరకు కృషి చేశామని ఆయన అన్నారు. ఈసారి ఎన్నికలలో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని యువకుడిని విద్యావంతుడిని సమర్థుడుని అయిన నాకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరుతున్నానని ఆయన తెలిపారు వాయిలసింగవరం గ్రామ ప్రజలు విజ్ఞలని గతంలో పదవులు చేసిన వారికి కాకుండా కొత్తవాడిని అయిన నాకు ఒక అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలు ఆయన కోరుకున్నారు

# అమ్మ మాట అంగన్ వాడి బాటకు విశేష స్పందన

## - అమ్మ ప్రేమల చిన్నారులను చూసుకుంటాం..
## - సిడిపివో జయలక్ష్మి



**పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) జూన్ 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్ వాడి బడిబాటకు మంచి స్పందన వస్తుందని సిడిపిఓ జయలక్ష్మి అన్నారు. బుధవారం బండారిగూడెం, అంగన్ వాడి కేంద్రం-5 పరిధిలో అంగన్ వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను బడిలోకి ( చేర్చుకోవడం)ఆహ్వానించడం జరిగిందని అమ్మ అందించే ప్రేమల చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామన్నారు. పిల్లలు స్వేచ్ఛగా నేర్చుకునేందుకు రంగురంగుల బొమ్మలు, కథల పుస్తకాలు, ఆట వస్తువులు, పిల్లలకు తెలుగు, ఇంగ్లీష్ రైమ్స్ కథలు వివిధ అంశాలపై బోధన పిల్లల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఆటపాటలతో కూడిన విద్యతోపాటు పిల్లల ఆరోగ్యం కొరకు ప్రతిరోజు పిల్లలకు ఉచితంగా ఉదయం గుడ్లు, మధ్యాహ్నం రుచికరమైన భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయలక్ష్మి తో పాటు సూపర్వైజర్ హేమావతి, అంగన్ వాడి టీచర్ కుమారి, ఆయా శారద, ఏఎన్ఎం, ఎంఐహెచ్ వి, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# పది నెలలుగా పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వాని, తాళ్ల రామడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి



**సిరికొండ ప్రతినిధి జూన్ 11( న్యూస్ తెలంగాణ )** నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన, గ్రామపంచాయతీ కార్యదర్శి, అదే గ్రామంలో పారిశుద్ధ కార్మికులకులుగా పనిచేస్తున్న వారికి పది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ కార్మికులు, సిరికొండ ఎంపీడీవో మనోహర్ రెడ్డికి చరవాణిలో కొందరు ఫిర్యాదు చేయగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ పై ఎంపీడీవో మనోహర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కార్యదర్శిని ఎంపీడీవో వివరణ కోరగా, గ్రామ పంచాయతీలో నిధులు లేవని అందుకే వారికి జీతాలు వేయడం లేదని, గ్రామపంచాయతీ కార్యదర్శి సమాధానం ఇచ్చాడు, కార్యదర్శి సమాధానం పై, ఎంపీడీవో అసహనం వ్యక్తం చేస్తూ, పంచాయతీ కార్యదర్శి ని ఉద్దేశించి మాట్లాడుతూ, నీకు నాలుగు నెలలు జీతాలు ఆపుతే ఊరుకుంటావా, గ్రామ పంచాయతీ కార్మికుల కు కుటుంబాలు లేవా వారు చేసే పని ఎంత కష్టంగా ఉంటుందో తెలువదా, కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారని అని అలాంటి వారికి జీతాలు ఆపడం సరైన పద్ధతి కాదని, డ్యూటీ కి వచ్చామా, వెళ్ళాము అన్నది ముఖ్యం కాదని, గ్రామంలో ఇంటి పన్ను లు వసూలు చేసి, తక్షణమే వారికి జీతాలు చెల్లించాలని తాళ్ల రామడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ను ఎంపీడీవో మనోహర్ రెడ్డి ఆదేశించారు.

# దోమలను పుట్టనివ్వకండి, దోమల కాటుకు బలికాకండి



**సిరికొండ ప్రతినిధి జూన్ 11( న్యూస్ తెలంగాణ)** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో మలేరియా డెంగ్యూ వ్యాధికి సంబంధించి నివారణ చర్యల కోసం సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ తుకారం రాథోడ్, మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలంలో, మలేరియా డెంగు, వ్యాధులు పెరిగే అవకాశం వున్నానందున గ్రామపంచాయతీ దోమలను పుట్టనివ్వకండి, దోమల చేత కాటు వేయించుకోకండి అంటూ ప్రజలకు సూచించారు, పాముల కన్నా భయంకరమైనవి దోమలేనని, పాము ఎదురుగా వస్తే చంపడం, లేదాపక్క నుండి వెళ్ళిపోవడం జరుగుతుందని కానీ దోమలు మాత్రం మన మధ్యలో ఉంటూ మనల్ని కాటేస్తాయని దోమ కాటు వల్ల 8 రకాల వ్యాధులు బారిన పడే అవకాశం ఉందని ఉంటాయని వాటి వల్ల మనుషులకు చాలా నష్టం జరుగుతుంది అని, ఒక్క దోమ ఒక్క నెలలో, 150 నుండి 200 గుడ్లు పెడుతుందని, మన గ్రామంలో, ఇంటి ముందర, డ్రైనేజ్లలో , మురికి నీటి నిల్వ ఉన్నచోట మాత్రమే గుడ్లు పెడుతుందని, అందుకే మురికి నీరు లేకుండా చూసుకోవాలని, దోమ కాటు వల్ల, మలేరియా డెంగ్యూ, కాళ్ళ బోధకం , ఇలా చాలా రకాలు ఉంటాయని అందుకే దోమలు పుట్టకుండా ఉండాలంటే పటిష్టమైన నివారణ చర్యలు తీసుకోవాలని, ఏ ఎన్ఎం ఆశ వర్కర్ల ను సహకారం తీసుకో వాలని, అందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆయిల్ బాల్ తో పాటు, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఇంటి చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా దోమల బెడదను నివారించవచ్చని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించాలని తుకారం రాథోడ్ అన్నారు. ఈ సమావేశంలో, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, తుకారంరాథోడ్, స్పెషల్ ఆఫీసర్ నాగేరావు, ఎంపీడీవో, మనోహర్ రెడ్డి, ఎంపీఈఓ, నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్, అరవింద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 11** హైదరాబాద్,ప్రమాదవశాత్తూ జారిపడి గాయపడి యశోద ఆసుపత్రి (సోమాజిగూడ)లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎంపీ నామ అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. పల్లాను పరామర్శించిన వారిలో ఏనుగుల రాకేష్‌రెడ్డి, తాళ్లూరి జీవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీలు ఇంటూరి శేఖర్, వరప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకన్న తదితరులు ఉన్నారు.

# పంచ కట్టు వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వర్రావు



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 11** ఖమ్మం నగరం 15వ డివిజన్ అల్లిపురం గ్రామంలో మంద శ్రీనివాసరావు శశిరాణి కుమార్తె కొడుకు పల్లవి జగదీష్ వినయ్ పంచ కట్టు వేడుకలకు హాజరైన ఎన్నిగళ్ళ నాగేశ్వరావు మాజీ కార్పొరేటర్ చేతల నాగేశ్వరరావు సామినేని లింగయ్య గద్దల నాగేశ్వరావు అమడాల ఉపేందర్ మండల ఉపేందర్ నల్లగట్ల మస్తాన్ గుండె ఉపేందర్ గద్దల ప్రసాద్ తదితరులు ఆశీర్వదించారు

# ఎన్.సి.పి. (ఎన్డీఏ) ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం.... మద్దిశెట్టి



**భద్రాద్రి బ్యూరో (న్యూస్ తెలంగాణ) జూన్ 11**

ఎన్.సి.పి. (ఎన్.డి.ఎ.) పార్టీ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోర్ కమిటీ సమావేశం 2025, జూన్ 20వ తేదీన తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ సమావేశం ఎన్.సి.పి. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జ్ అయిన మద్దిశెట్టి సామెలు నాయకత్వంలో నిర్వహించబడుతుంది.ఈ మహత్తర సమావేశానికి ముఖ్య అతిథులుగా ముగ్గురు ప్రముఖులు హాజరుకానున్నారు. వారిలో:మహారాష్ట్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎన్.సి.పి. పార్టీ జాతీయ అధ్యక్షులు అయిన అజిత్ దాదా .పార్లమెంటు సభ్యురాలు (ఎం.పి.) మరియు పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ సభ్యురాలు అయిన శ్రీమతి సునైత్రా పవార్.ఎన్.సి.పి. యూత్ జాతీయ అధ్యక్షులు అయిన ధీరజ్ శర్మ .ఈ సమావేశం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తుందని ఆశిస్తున్నాము.మద్దిశెట్టి సామేలు,

న్యూస్ తెలంగాణ
గురువారం జూన్ -12- 2025
సమగ్ర తెలుగు దిన పత్రిక


# టెన్త్ లో మండల టాపర్ కావ్యను సత్కరించిన జిల్లా కలెక్టర్



**కోదాడ ప్రతినిధి, జూన్ 11 (న్యూస్ తెలంగాణ):** పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు,ప్రిన్సిపాళ్లకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు.ఇందులో భాగంగా శాంతినగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పగిడిపాల కావ్య 551/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినందుకు గానూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సత్కరించారు.విద్యార్థిని కావ్య తోపాటు తో పాటు విద్యార్థిని విజయంలో అత్యుత్తమ కీలక పాత్ర పోషించినందుకు హెచ్ఎం పురుషోత్తంరావును కూడా సత్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ,వారు సాధించిన విజయాలను కొనియాడారు.10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పై చదువులో కూడా ఇలాగే రాణించి పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చాలని మరియు వారి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించడానికి యాజమాన్యానికి సహకారం అందించాలని ఆయన కోరారు.అదేవిధంగా విద్యార్థులకు వివిధ టాలెంట్ టెస్టుల ద్వారా ప్రతిభను వెలికితీస్తున్న పాలవరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావును జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. .ఈ సన్మాన కార్యక్రమంలో డీఈవో కే అశోక్, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు,మండల పాఠశాలల బోధకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం





**కేసముద్రం,జూన్ 11, న్యూస్ తెలంగాణ:** కేసముద్రం మున్సిపాలిటీ చైతన్య నగర్ కాలనీకి చెందిన వల్లందాస్ సంధ్య- శ్రీనివాస్ దంపతుల కుమార్తె లు స్వాన్ శ్రీ, హిమాన్ శ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారులను ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకన్న,కొమ్ము రాహుల్,వల్లందాస్ అనిల్,వల్లందాస్ మహేష్,మిట్ట గడుపుల మహేందర్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం శివుడిని దర్శించుకున్న జాటోత్ హరీష్ నాయక్

**కేసముద్రం,జూన్ 11, న్యూస్ తెలంగాణ:** కేసముద్రం మున్సిపాలిటీ ఈ స్టేషన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ బుధవారం అరుణాచలం గిరి ప్రదర్శన చేసి ఆ శివుడిని దర్శించుకునికేసముద్రం మండల గ్రామ ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా ఆ శివుని ఆశీస్సులు నిండు నూరేళ్లు మెండుగా ఉండాలని వేడుకున్నారు.





# ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం..

## నమ్మకం ఉంచి పిల్లలను పంపాలి....

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి ఫలితాలు

## కల్లూరు మండలంలో మూతబడిన మూడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనుల కోసం 10 లక్షలు మంజూరు

## బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ( వెలుగు నిఘా)**ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని, దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరు ద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని, దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయు లకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహరీ గోడ, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని













కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని, వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంత మంది విద్యార్థులు అంగన్వాడీ కి వస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని, అంగన్వాడీకి కావలసిన సౌకర్యాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, ఎంపీడీఓ., ఎం.ఈ.ఓ. పి. నివేదిత, సి.డి.పి.ఓ. సి.హెచ్. నిర్మలా జ్యోతి, సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ ఐ.వరలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి లో విత్తన దుకాణాల్లో తనిఖీలు





**ఖమ్మం ప్రతినిధి జూన్ 11 ( వెలుగు నిఘా)** కూసుమంచి మండలంలోని విత్తన దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సహాయ వ్యవసాయ సంచలకు సరిత , కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, మరియు ఎస్ఐలు నాగరాజు , మరియు దివ్యశ్రీ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును మరియు ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు . గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా %ఌ% ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం కుసుమంచి రెవిన్యూలోని లోక్య తండా గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పత్తి విత్తుతున్న వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి , భూమిలో తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలను పెట్టాలని సూచిం చారు. కలుపు యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య , ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా విరిగిపడ్డ చెట్లు,

## వెంటనే తొలగించిన సిరికొండ ఎస్సై ఎల్ రామ్

**సిరికొండ ప్రతినిధి జూన్ 11 న్యూస్ తెలంగాణ** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో రెండు రోజుల క్రితం భారీ ఈదురు గాలులతో పడ్డ వర్షని కీ తడిసి ముద్దయిన చెట్లు బుధవారం రాత్రి 9 గంటల సమయంలో, సిరికొండ నుండి నిజామాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, సిరికొండ నుంచి భీమ్గల్ వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో అకస్మాత్తుగా చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు విషయం తెలుసుకున్న సిరికొండ ఎల్ రామ్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి పరిస్థితి తీవ్రంగా ఉందని గ్రహించి, వేణు వెంటనే జెసిబి ని పిలిపించి రోడ్డుపై పడి ఉన్న చెట్లను జెసిబి సహాయంతో చెట్లను తొలగించి రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు, సమయం సందర్భం అని చూడకుండా, వీధుల్లో భాగంగా, ప్రజలకు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం పట్ల, మండల వాసులు, యువకులు,సిరికొండ ఎస్సై రామ్ కు ధన్యవాదాలు తెలిపారు



